క్లుప్తంగా

తెలంగాణ మద్యం బాటిళ్లు స్వాధీనం

బొమ్మలసత్రం: నంద్యాల పట్టణ శివారులోని చాబోలు టోల్‌ప్లాజా వద్ద బైక్‌పై ఇద్దరు వ్యక్తులు తెలంగాణ మద్యం బాటిళ్లు తరలిస్తుండగా శుక్రవారం సెబ్ అధికారులు పట్టుకున్నారు. సెబ్ సూపరింటిండెంట్ రామ్మోహన్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. వైఎస్సార్ కడప జిల్లా మైదుకూరు పట్టణానికి చెందిన సునీల్, సుభాష్ రెడ్డి స్నేహితులు. ఇద్దరూ కలిసి కర్నూలు సమీపంలో తెలంగాణ బార్డర్ నుంచి అక్రమంగా బైక్‌పై 190 తెలంగాణ మద్యం బాటిళ్లు తీసుకొస్తుండగా చాపిరేవుల టోల్‌ప్లాజా వద్ద సెబ్ అధికారులు తనిఖీ చేయగా మద్యం లభించటంతో ఇద్దరిని బైక్‌తో సహా అదుపులోకి తీసుకున్నారు. నిందితులను విచారించగా నేరం ఒప్పుకోవటంతో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలో చేరిన 9వ వార్డు టీడీపీ నాయకులు

బొమ్మలసత్రం: నంద్యాల పట్టణంలోని 9వ వార్డులో టీడీపీకి చెందిన బలిజ సంఘం నాయకులు కందాల ప్రసాద్, మిడత రమణ, గొర్రె సుబ్రహ్మణ్యం, మామ శెట్టి మధు, సాయిచైతన్య, మిడత పుల్లయ్య, యశ్వంత్ కుమార్, మిడత శ్రీనివాసులు, బాలాజి సింగ్, మస్తాన్, నాయుడుతో పాటు 200 కుటుంబాలు శుక్రవారం శిల్పా మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు.

ఆళ్లగడ్డలో..



గంగుల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న టీడీపీ నాయకులు

ఆళ్లగడ్డ: కోటకందుకూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ఒక్కపేళ్ల మగ్బుల్, మహమ్మద్‌గౌస్, సుంగర షబ్బీర్, సద్దాం హుసేన్, ఓబులంపల్లి హుసేన్ వలి, బోయిలకుంట్ల ఖాజా, నర్సిపల్లి మహ్మమ్మద్ రఫీ, షబ్బీర్ బాషా, చాంద్‌బాషా, హిమాం హుసేన్ తదితర 50 కుటుంబాలు గంగుల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి.

బాబు మోసపూరిత హామీలు నమ్మొద్దు

చాగలమర్రి: టీడీపీ, బీజేపీ, జనసేన మోసపూరిత హామీలను నమ్మవద్దని, ఓటమి భయంతో వైఎస్సార్‌సీపీ శ్రేణులపై భౌతిక దాడులకు దిగి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆళ్లగడ్డ అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి, జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ముత్యాలపాడు, ఎం.తండా, చక్రవర్తులపల్లె, తోడేండ్లపల్లె, డి.వనిపెంట, చెంచుగూడెం, చాగలమర్రి గ్రామాల్లో రోడ్‌షో నిర్వహించి విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. వారు మాట్లాడుతూ ముత్యాలపాడు చెరువును రూ.4కోట్లతో మరమ్మతులు చేయించామని, డి.వనిపెంట నుంచి చెంచుగూడెం వెళ్లే మార్గంలో రూ.5కోట్లతో వంతెన రోడ్డు నిర్మించామన్నారు. మంత్రిగా ఉన్నప్పుడు భూమా అఖిలప్రియ చేసిన పనులు ఏవైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. పెద్దవంగలిలో రూ.4 కోట్లతో మైనారిటీ ఐటీఐ కళాశాల, చాగలమర్రి బాలుర ఉన్నత పాఠశాలలో ఇంటర్ కళాశాల, గొడిగనూరు యూపి స్కూల్‌ను ఉన్నత పాఠశాలగా మార్చామని చెప్పారు. అన్ని రకాలు మేలు చేస్తున్న తమను మరోసారి ఓటుతో ఆదరించాలని కోరారు. 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా బిజేంద్రారెడ్డిని, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిని గజమాలతో స్వాగతం పలుకుతున్న నాయకులు



చాగలమర్రిలో గంగుల బిజేంద్రారెడ్డి రోడ్‌షోకు హాజరైన జనం



ముత్యాలపాడులో రోడ్‌షో నిర్వహిస్తున్న గంగుల ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్యే బిజేంద్రారెడ్డి

మైనార్టీలకు రిజర్వేషన్ ఘనత వైఎస్సార్‌దే



గజమాలతో శిల్పా రవికి స్వాగతం పలుకుతున్న మార్కెట్ నిర్వాహకులు

బొమ్మలసత్రం: మైనారిటీల అభివృద్ధి కోసం 4 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత వైఎస్సార్‌దేనని నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, డాక్టర్ నౌమన్, నాయకులు మార్కెట్ కలాం, గన్నీ కరీంతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్కెట్‌ను అనేక రకాలుగా అభివృద్ధి చేశామని, టీడీపీ హయాంలో ఎలాంటి పరిస్థితులు ఉండేవో గుర్తుకు తెచ్చుకోవాలని వ్యాపారులు, వినియోగదారులను కోరారు. ఇక్కడ కనీస వసతులు ఉండేవి కాదన్నారు. ఇటీవల ఫ్రూట్ మార్కెట్‌లో అగ్ని ప్రమాదం సంభవిస్తే వ్యాపారులకు అండగా నిలిచామన్నారు. మరోసారి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని, మార్కెట్‌ను మరింత ఆధునీకరిస్తామని హామీనిచ్చారు.



ఓట్లు అభ్యర్థిస్తున్న శిల్పారవి

గోస్పాడు: అధికారం కోసం మోసపూరిత హామీలు గుప్పించడం, అధికారంలోకి రాగానే వాటిని విస్మరించి ప్రజలను మోసం చేయడం చంద్రబాబు నైజమని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బీవీనగర్, శ్రీనివాసపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాని కోరారు.



నర్సాపురంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న గంగుల సారికారెడ్డి

రుద్రవరం: సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి మేలు చేసిన ముఖ్యమంత్రి జగనన్నకు మద్దతుగా నిలవాలని గంగుల సారికారెడ్డి ప్రజలను కోరారు. మండలంలోని నర్సాపురంలో శుక్రవారం ఆమె ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించి ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డిని, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.



ఎన్నికల ప్రచారం చేస్తున్న నాగిని రవిసింగారెడ్డి

బొమ్మలసత్రం: మంచి చేస్తున్న ఎస్సార్‌సీపీని గెలిపించుకోలాని నాగిని రవిసింగారెడ్డి అన్నారు. పట్టణంలో 7వ వార్డులో కౌన్సిలర్ కలాంబాషా ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ అభివృద్ధి మీ కళ్ల ముందే కనిపిస్తుందని, ఆ అభివృద్ధి కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు.



ఆర్.జంబులదిన్నెలో ప్రచారం చేస్తున్న భూమా కిశోర్‌రెడ్డి, సిద్ధార్థరెడ్డి

ఉయ్యాలవాడ : వైఎస్సార్‌సీపీని మరోసారి గెలిపించుకుంటే అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ మండలాధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి, విజయ డెయిరీ చైర్మన్ ఎస్‌వి జగన్‌మోహన్‌రెడ్డి, నాయకులు భూమా కిశోర్‌రెడ్డి, సిద్దార్థరెడ్డి, ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ, పోచా శృతి ఓటర్లను కోరారు. శుక్రవారం మండలంలోని హరివరం, ఉయ్యాలవాడ, రూపనగుడి, మాయలూరు, ఆర్.జంబులదిన్నె గ్రామాలలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

శిరివెళ్ల: స్థానిక అమ్మవారిశాల, జలిజపేట, మంగళిపేట, కుమ్మరిపేట, చాకలిపేట, తెలుగుపేట, సలాదిపేట, ఎస్సీ కాలనీల్లో గంగుల అవంతిక, కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని ప్రజలను కోరారు.

బొమ్మలసత్రం: గిరిజనులమంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తామని ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజునాయక్ తెలిపారు. పట్టణంలోని నందమూరినగర్, వైఎస్సాఆర్ నగర్‌లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.

కిల్కారీ సేవలను వినియోగించుకోండి

నంద్యాల(అర్బన్): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కిల్కారీ లిస్టనర్ షిప్ సేవలను గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని కిల్కారీ కోర్స్ స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజు తెలిపారు. మండలంలోని చాపిరేవుల పీహెచ్‌సీలో శుక్రవారం ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, గర్భిణులకు కిల్కారీ కోర్సుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యులు షహలాం ఆధ్వర్యంలో నిర్వహించిన రాజు మాట్లాడుతూ కిల్కారీ కోర్సును ప్రతి ఆశా కార్యకర్త తప్పనిసరిగా పూర్తి చేయాలని చెప్పారు. డీఐఓ ప్రసన్నలక్ష్మి, గైనకాలజిస్ట్ కృష్ణవేణి పాల్గొన్నారు.

ఆదర్శ ఆర్టీసీ ఉద్యోగులకు ప్రోత్సాహకాలు

నంద్యాల టౌన్: స్థానిక ఆర్టీసీ డిపోలో ఏప్రిల్ లో ఉత్తమ ప్రతిభ కనపరచిన ఉద్యోగులను జిల్లా ప్రజా రవాణాధికారి రజియా సుల్తానా అభినందించారు. శుక్రవారం డిపో ఆవరణలో ఉత్తమ ప్రతిభ కనపరచిన కండక్టర్లు డీఎస్ఎస్ రాయుడు, తిరుపాలు, రాజు, వెంకటేశ్వర్లు, డ్రైవర్లు డీఎస్ రాయుడు, చంద్రుడు, రామయ్య, మనోహర్ రావు, ఎస్ఎం బాషా, టీపీరెడ్డిలను అభినందించి ప్రశాంశ పత్రాలు, ప్రోత్సాహకాలు అందజేశారు.

బాబు వస్తే ముస్లింల రిజర్వేషన్ రద్దు

నంద్యాల(అర్బన్): రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వస్తే ముస్లింల నాలుగు శాతం రిజర్వేషన్లు తొలగిస్తారని, అలాగే ఎన్‌డీఏలో భాగస్వామి కావడంతో సీఏఏ, తదితర నల్ల చట్టాలు రాష్ట్రంలో అమలు అవుతాయని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యూనిస్ ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 19 శాతం ఉన్న బలిజ, కాపులను పవన్ కల్యాణ్‌పై ప్రేమతో బీసీలుగా మార్చే అవకాశముందన్నారు. తద్వారా బీసీలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు ఇప్పటికైనా చంద్రబాబు చేసే మోసాన్ని గ్రహించి ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

భక్తిశ్రద్ధలతో బసవేశ్వర జయంతి

నంద్యాల(వ్యవసాయం): స్థానిక బైర్మల్‌వీధిలో వెలసిన బసవేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం సంఘ సంస్కర్త బసవేశ్వరస్వామి జయంతి ఉత్సవాలను వీర శైవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి అర్చకుడు శశిభూషణ్ సిద్ధాంతి ప్రత్యేక పూజలు చేసి మంగళ హారతులు ఇచ్చారు. వారు మాట్లాడుతూ సమాజంలో కులాలు, మతాలను రూపుమాపేందుకు తొలి అడుగు వేసిన మొదటి సంఘ సంస్కర్త బసవేశ్వరుడు అని గుర్తు చేశారు.

